మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
బుధవారం , 21, అక్టోబర్, 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM

## ఆర్ఎస్ఎస్ పురుషులకే పరిమితమైన సంస్థ



**న్యూఢిల్లీ :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం పురుషులకే పరిమితమైన సంస్థ అని, మహిళల ను కేవలం పురుషుల ఆస్తిగానే చూసే భావజా లాన్ని కలిగి ఉందని ఆరోపించారు. తాను మాత్రం శివశక్తిని విశ్వసిస్తానని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్‌తో రాజకీయ పోరాటం కొనసాగిం చడం సంతోషంగా ఉందని, ఆ సంస్థకు చెందిన పలువురు మహిళలు కూడా తన రాజకీయ పోరాటానికి మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు రాహుల్. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు రాహుల్ గాంధీ ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భారతదేశ రాజ్యాంగాన్ని, మహిళా హక్కుల్ని రక్షించడానికి ఆర్ఎస్ఎస్‌తో పోరాడటమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గత కొంత కాలంగా రాహుల్ గాంధీ-ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్న క్రమంలోనే తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.'ఆర్ఎస్ఎస్ అనేది కేవలం మగవారితో కూడిన, రాజ్యాంగ వ్యతిరేక కల్ట్. మహిళల్ని పురుషుల ఆస్తిగా భావించే ఈ భావజాలాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. నేను శివ-శక్తిని నమ్ముతాను. అందుకే ఆర్ఎస్ఎస్‌తో పోరాడటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. మరో విశేషం ఏంటంటే, ఆర్ఎస్ఎస్ సొంత మహిళల్లో చాలా మంది ఇప్పుడు నావైపు ఉన్నారు'అక్టోబర్ 10న కూడా రాహుల్ గాంధీ ఆర్ఎస్ఎస్, బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు.

## పోలీసుశాఖలో 7,437 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చాం

**హైదరాబాద్ :** పోలీసు అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శాంతిభద్రతలు బాగుంటేనే రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా ఉంటుందన్నారు. సమాజం కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత అని సీఎం తెలిపారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా గోషామహల్‌లో నిర్వహించిన పోలీసు స్మారక పరేడ్ కార్యక్రమానికి హాజరైన రేవంత్ రెడ్డి, అమరవీరులను నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఏడాది ఏడాది 155 మంది పోలీసులు ప్రాణా లు కోల్పోవడం బాధకరమని అన్నారు. కొత్త సవాళ్లకు అను గుణంగా ఎప్పటికప్పుడు పోలీస్?శాఖ మార్పులు చేసుకు ంటోందని సీఎం కొనియాడారు.2028 నాటికి పోలీసుశాఖలో అన్ని ఖాళీలు భర్తీచేస్తాంపోలీసుశాఖను బలోపేతం చేసేందుకు ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 4,773 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామన్న ఆయన పోలీసుశాఖలో మొత్తం 7,437 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చామని వెల్లడించారు. మిగతా ఖాళీలను కూడా విడతల



వారీగా భర్తీ చేస్తామని చెప్పారు. 2028 నాటికి పోలీసుశాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 112 మంది డీఎస్పీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేశామని తెలిపారు. పోలీసుశాఖలో ఎక్స్‌గ్రేషియాను హోదా ఆధారంగా రూ.కోటికి పైగా పెంచామని అన్నారు. దేశానికి సేవ చేసిన వారిని గుర్తించటంతో పాటు వారి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పోలీసు ఉద్యోగుల పిల్లల కోసం ప్రత్యేకంగా అంతర్జాతీయ స్థాయిలో పోలీసు స్కూల్‌ను ఏర్పాటు చేశామని ఆయన పునరుద్ఘాటించారు.యువత జీవితాలు మత్తు బారిన పడ టం బాధకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యువకులు మత్తు కు బానిసలు కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. డ్రగ్స్ కట్టడిలో రాష్ట్ర పోలీసుశాఖ పనితీరు బాగుందని ఆయన కొనియాడారు. ఉత్తమ పనితీరులో రాష్ట్ర పోలీసుశాఖ జాతీయ స్థాయిలో తొలి స్థానం దక్కించుకుందన్నా రు. ఆహార కల్తీ కట్టడికి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటున్న ఆయన టీజీ సేఫ్ ద్వారా ఆహార కల్తీపై ఉక్కుపాదం మోపుతు న్నామన్నారు. ట్రాన్స్‌జెండర్లకు ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతలు అప్పగించి.. సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే.. క్రిమినల్స్‌తో ఫ్రెండ్లీగా ఉండమని కాదని, బాధితులు, సామాన్యులు, అమాయకుల పట్ల మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్ చేయాలన్నారు. క్రిమినల్స్, కబ్జాదారులు, డ్రగ్స్ దందా చేసేవారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అమరవీరుల త్యాగాలను గౌరవిద్దాం, వారి ఆశయాలు కొనసాగిద్దామన్నారు.

## 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చమే మా లక్ష్యం

**న్యూఢిల్లీ :** 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అమిత్ షా పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల భవిష్యత్ తరాలు నాశనం కావడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని తెలిపారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు కూడా డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా ఆర్థిక సాయం అందుతోందని పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సం స్మరణ దినోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరంలో మిగిలిన భాగం, 2027, 2028, 2029 ఈ మూడున్నరేళ్లలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఒక ఉమ్మడి పోరాటం చేసి, 2029 డిసెంబర్ 31 నాటికి దేశానికి డ్రగ్స్ సమస్య నుంచి విముక్తి కలిగిస్తాం. ఇది మనకు అత్యంత ముఖ్యమైన లక్ష్యం. మూడు హాట్‌స్పాట్‌లను ఎదుర్కోవడం కంటే కూడా ఇది ఎంతో ముఖ్యమైంది. ఎందుకంటే డ్రగ్స్ సమస్య మన భావి తరాలను డొల్లగా మారుస్తుంది. ఆర్థిక వ్యవస్థపై అనవ సరమైన భారాన్ని మోపుతుంది. దేశ వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడే సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం కూడా ఈ డ్రగ్స్ దందా నుంచే జరుగుతు ంది."డ్రగ్స్‌తో భావితరాలకు ముప్పు మాదకద్రవ్యాల సమస్య కేవలం వ్యక్తు లకు సంబంధించినది మాత్రమే కాదని, అది దేశ భవిష్య త్తుపైనా ప్రభావం చూపుతుందని అమిత్ షా అన్నారు. అందువల్ల మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం



జాతీయ భద్రతకు కూడా కీలకమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్‌పై పోరాటం' అనే థీమ్‌తో చేపట్టిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీని అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 90 మంది పోలీసులతో కూడిన రైడర్లు ఇందులో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనను పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ ర్యాలీలో పాల్గొనే రైడర్లు అక్టోబర్ 31న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించే ఏక్తా పరేడ్‌లో పాల్గొంటారని అధికారిక ప్రకటన తెలిపింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, దిల్లీ ప్రాంతాలతో పాటు పలు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఇతర కేంద్ర పోలీసు సంస్థల సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.

## సూర్యాపేటలో పేలుడు కలకలం.



**సూర్యాపేట:** సూర్యాపేట పట్టణంలో దసరా పండుగ వేళ భారీ పేలుడు సంభవించింది. స్థానిక పీఎస్ఎస్ఆర్ సెంటర్ సమీపంలోని శ్రీసాయి సూపర్ మార్కెట్‌లో మంగళవారం గ్యాస్ సిలిండర్ పేలింది. ప్రమాద ధాటికి సూపర్ మార్కెట్ భవనం తీవ్రంగా ధ్వంసమైంది.గ్యాస్ లీకేజీ కారణంగానే సిలిండర్ పేలి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. పేలుడు ధాటికి భారీ శబ్దం రావడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడి భయాందోళనలతో పరుగులు తీశారు. ఈ ఘటనతో పరిసర ప్రాంతాల్లో ఆందోళనకర వాతావరణం నెలకొంది. ప్రమాదంలో తమకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని సూపర్ మార్కెట్ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనలో ఎవరికైనా గాయాలయ్యాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదని, పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు పేర్కొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థి ఖరారు




**వరంగల్ జిల్లా:** వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిని ఖరారు చేసింది. దసరా పర్వది నాన్ని పురస్కరించుకుని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను తమ అభ్యర్థిగా పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్ గౌడ్ పేరు ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.మరోవైపు, ఈ ఎన్నికల దృష్ట్యా వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రులను లక్ష్యంగా చేసుకుని ఎన్నికల కార్యాచరణను కవిత ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ప్రచార వ్యూహాల సమన్వయం కోసం సయ్యద్ ఇస్మాయిల్‌ను ఎన్నికల కోఆర్డినేటర్, అబ్జర్వర్‌గా నియమించారు కవిత. ఎన్ని కలకు సంబంధించి పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, ప్రచార కార్యక్రమాల పర్య వేక్షణలో ఆయన కీలక పాత్ర పోషిం చనున్నారు. దసరా సందర్భంగా అభ్యర్థి ప్రకటనతో పాటు ఎన్నికల బాధ్యతలనూ తెలంగాణ రక్షణ సేన ఖరారు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రానున్న రోజుల్లో పట్టభద్రుల మద్దతు కూడగట్టేం దుకు పార్టీ ఎలాంటి కార్యాచరణ చేపడుతు ంది, అభ్యర్థి ప్రచారాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారన్నది మరింత ఆసక్తికరంగా మారింది. తెలంగాణ రక్షణ సేన నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్య ర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పేరు ఖరా రు కావడంతో వరంగల్-ఖమ్మం-నల్లగొండ రాజకీయాల్లో ప్రకటన చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణ నీటిని కర్ణాటక అక్రమంగా తరలిస్తోంది

**హైదరాబాద్:** తెలంగాణకు కేటాయించిన తుంగభద్ర జలాలను కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా తరలించుకుపోతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. తాగునీటి అవసరాల పేరుతో మన వాటా నీటిని కర్ణాటక మళ్లిస్తోందని, దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్ర రైతుల ప్రయోజనాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.అక్టోబర్ 10 నుంచి 24 మధ్య కాలంలో సుమారు 3 టీఎంసీల నీటిని విడుదల చేయాలని తెలంగాణ నీటిపారు దల శాఖ తుంగభద్ర బోర్డును కోరినట్లు తెలిపారు. బోర్డు షెడ్యూల్ ప్రకారం నీటిని విడుదల చేసినా, పది రోజులు గడిచినా రాజోలిబండ మళ్లింపు పథకం (ఆర్డీఎస్) ఆయకట్టుకు నీరు చేరకపోవడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. గతంలో 1,500 క్యూసెక్కులు విడుదల చేస్తే మూడు రోజుల్లోనే ఆర్డీఎస్‌కు చేరేవని, ఇప్పుడు వారం దాటినా రాకపోవడం ఆందోళనకరమని అన్నారు.తెలంగాణకు రావాల్సిన నీటిని కర్ణాటక తమ ఎగువ



ప్రాంతాల్లోనే మళ్లిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై తుంగభద్ర బోర్డు, రాష్ట్ర నీటిపారుదల శాఖ వెంటనే విచారణ జరపాలని కోరారు. ప్రతిరోజూ విడుదలవుతున్న నీటి పరిమాణం, వినియోగం, ఆర్డీఎస్‌కు వాస్తవంగా చేరుతున్న నీటి లెక్కలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష జరిపి, కర్ణాటక ప్రభుత్వంతో చర్చించాలని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. రైతులకు హామీలు ఇవ్వడమే కానీ, చేతల్లో వారి ప్రయోజనాలను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు.

## విజయవాడ ఉత్సవ్-2.0

### మెగా కార్నివాల్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ:** నగరంలో ఉత్సవ్-2.0లో భాగంగా నిర్వహించిన మెగా కార్నివాల్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. శంఖాన్ని పూరించి సాంస్కృతిక కవాతుకు స్వాగతం పలికారు. విజయవాడ ఉత్సవ రథంతో కార్నివాల్ ప్రారంభం కాగా.. కాకరపర్రు, కడియం పూలతో రథాన్ని అందంగా అలంకరించారు. వివిధ రకాల పూలతో అమ్మవారి చిత్రాన్ని తీర్చిదిద్ది ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు.గుర్రాలు, ఒంటెలతో కళాకారులు చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. డప్పు, సన్నాయి వాయిద్యాల బృందాలు, గరడి కళాకారుల ప్రదర్శనలతో కార్నివాల్ ఉత్సాహంగా సాగింది. సంస్కృతి, సంప్రదాయాలు, కళా వైభవం, ఐక్యత, చరిత్రను చాటిచెప్పేలా సాంస్కృతిక కవాతును నిర్వహించారు.కార్నివాల్‌లో పాల్గొన్న కళా బృందాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వివిధ కళారూపాలతో అలంకరించిన బేతాళం సెట్‌లను విజయవాడ వాసులు ఆసక్తిగా తిలకించారు. మెగా కార్నివాల్ సందర్భంగా ఏలూరు రోడ్ సందడిగా మారింది. కళాకారుల ప్రదర్శనలను చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో ఆసక్తి చూపించారు. తమ సెల్‌ఫోన్లలో వివిధ కళారూపాలను చిత్రీకరిస్తూ కేరింతలు కొట్టారు. సంప్రదాయ కళలు, విజయవాడ ఉత్సవ్-2.0లో మెగా కార్నివాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# గెలుపు కోసం కుటుంబం కృషి.. పదవుల విషయంలో మాత్రం అన్యాయమా?

**కాంగ్రెస్‌ను నమ్ముకున్న కుటుంబానికి గుర్తింపు ఎప్పుడు?**

**పదవుల కోసం ఎన్నడూ అడగలేదు.. పేదల పక్షాన నిలిచిన పోతుల సంగారెడ్డి**

**కుటుంబానికి న్యాయం చేయాలని అనుచరుల ఆకాంక్ష**



**ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 21 సంగారెడ్డి జిల్లా**
త్యాగం చేసిన వారికి గుర్తింపు దక్కాలి.. పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం జరగాలి!రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదు.. కానీ పార్టీ కోసం కష్టపడిన వారి సేవలు, త్యాగాలు మాత్రం చరిత్రలో నిలిచిపోవాలి. నాయకుల గెలుపు కోసం కుటుంబ సమేతంగా శ్రమించి, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేసిన వారిని అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తే వారి మనసు ఎంతగానో గాయపడుతుంది. ప్రస్తుతం పోతుల సంగారెడ్డి కుటుంబం విషయంలోనూ ఇలాంటి ప్రశ్నలే వినిపిస్తున్నాయి.
ఎంపీ, ఎమ్మెల్యేల విజయానికి తమ వంతు కృషి చేసిన పోతుల సంగారెడ్డి కుటుంబానికి పదవుల విషయంలో తగిన గుర్తింపు దక్కలేదనే ఆవేదన వ్యక్తమవుతోంది. పార్టీ కోసం పనిచేసినప్పుడు పదవులను ఆశించకుండా, కాంగ్రెస్ సిద్ధాంతాలను నమ్ముకుని ముందుకు సాగిన కుటుంబానికి చివరకు దక్కిందేమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పదవుల కోసం కాదు.. ఆత్మగౌరవం కోసం!
పోతుల సంగారెడ్డి కుటుంబం ఇప్పటివరకు పదవుల కోసం ఎవరి చుట్టూ తిరగలేదని, తమకు పదవులు ఇవ్వాలని నాయకులను పదేపదే కోరలేదని వారి వర్గీయులు చెబుతున్నారు. పార్టీపై నమ్మకంతో, నాయకత్వంపై విశ్వాసంతో పనిచేశామని.. తమ సేవలను గుర్తించి సముచిత గౌరవం కల్పిస్తారని ఆశించామని అంటున్నారు.పదవి అంటే కేవలం కుర్చీ కాదు.. పార్టీ కోసం కష్టపడిన వ్యక్తికి దక్కే గుర్తింపు. ఎన్నో ఆశలతో పార్టీ జెండాను మోసిన కార్యకర్తకు లభించే గౌరవం. అటువంటి గుర్తింపునే ఆశించిన కుటుంబానికి అన్యాయం జరిగిందనే భావన కలగడం బాధాకరం.పేదలకు అండగా నిలిచే కుటుంబానికి న్యాయం జరగాలి!పోతుల సంగారెడ్డి కుటుంబానికి తగిన రాజకీయ గుర్తింపు, సముచిత పదవి లభిస్తే అది ఒక్క కుటుంబానికి మాత్రమే దక్కే గౌరవం కాదని, తమను నమ్ముకున్న పేదలు, సామాన్యులు, పార్టీ కార్యకర్తలకు కూడా న్యాయం జరిగినట్లవుతుందని వారి మద్దతుదారులు అభిప్రాయపడుతున్నారు. అట్టడుగు వర్గాల ఆశలు, ఆశయాలకు ప్రాధాన్యం ఇచ్చే నాయకత్వం ఉంటేనే రాజకీయాలకు నిజమైన అర్థం చేకూరుతుందని పేర్కొంటున్నారు.నమ్ముకున్న వారిని కాంగ్రెస్ విస్మరిస్తుందా?
కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టకాలంలోనూ అండగా నిలిచిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడం నాయకత్వ బాధ్యత కాదా? గెలుపు కోసం పనిచేసిన వారి సేవలను గుర్తించడం న్యాయం కాదా? పదవుల కోసం ఎన్నడూ ఒత్తిడి చేయని కుటుంబం విషయంలో ఈ నిర్లక్ష్యం ఎందుకు? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి.నాయకుల విజయాల్లో భాగస్వాములైన వారి కృషిని గుర్తించి, అర్హతకు తగిన గౌరవం కల్పించినప్పుడే పార్టీ పట్ల కార్యకర్తల్లో విశ్వాసం మరింత బలపడుతుంది.పార్టీ పెద్దలకు ఒక విజ్ఞప్తి.పోతుల సంగారెడ్డి కుటుంబం చేసిన కృషిని పరిశీలించి, వారి సేవలకు తగిన గుర్తింపు కల్పించాలి. పదవుల కేటాయింపులో న్యాయం, నిబద్ధత, పార్టీ కోసం పనిచేసిన వారి సేవలకు ప్రాధాన్యం ఉండాలి. నిన్నటి గెలుపులో భాగస్వాములైన వారిని నేటి అధికారంలోనూ గౌరవించాలి.ఎందుకంటే.. పదవులు ఇవ్వడం అనేది నాయకత్వ నిర్ణయం కావచ్చు. కానీ కష్టపడిన వారిని గుర్తించడం మాత్రం నాయకత్వ విలువలకు నిదర్శనం.చివరిగా ఒక్క మాట.
గెలుపు కోసం కష్టపడిన వారిని గుర్తించాలి.. నమ్మకంతో నిలిచిన వారిని గౌరవించాలి.. పదవుల కోసం అడగని వారి ఆత్మగౌరవాన్ని కాపాడాలి.. పేదల పక్షాన నిలిచిన కుటుంబానికి న్యాయం జరగాలి!పోతుల సంగారెడ్డి కుటుంబం కోరుకునేది కేవలం పదవి మాత్రమే కాదు.. తమ కృషికి తగిన గుర్తింపు, తమ నమ్మకానికి తగిన గౌరవం. కాంగ్రెస్ నాయకత్వం ఈ ఆవేదనను చేసుకుని న్యాయం చేస్తుందని వారి అభిమానులు ఆశిస్తున్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం మరిచిన మద్దూరు పోలీసులు

**మద్దూరు అక్టోబర్21, ప్రజా వాణి,**మండల కేంద్రంలోని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్రతి సారి అక్టోబర్ 21న ఉదయం 8గంటలకు విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకనేందుకు కమాన్ వద్ద నిర్మించిన పోలీసు అమరుల స్తూపం వద్ద నివాళులు అర్పించాల్సిన మద్దూరు పోలీసులు పోలీస్ అమరుల వీరులను మర్చిపోవడం విడ్డూరంగా ఉందని పలువురు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయంలో మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ ను వివరణ కోరేందుకు ఫోన్ చేయగా స్పందించడం లేదు.




# డీజేలు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు

**- డీజేలను సీజ్ చేస్తాం: కూసుమంచి ఎస్సై సతీష్**



**కూసుమంచి, అక్టోబర్ 21 (ప్రజావాణి):**దుర్గామాత నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలు ఏర్పాటు చేయవద్దని కూసుమంచి ఎస్సై సతీష్ మండల ప్రజలకు, యువతీ యువకులకు, గ్రామ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. డీజేల అధిక శబ్ద తీవ్రత వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, డీజే యజమానులు, ఆపరేటర్లు, డ్రైవర్లపై కేసులు నమోదు చేయడంతో పాటు డీజేలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.మండలంలోని గ్రామాల ప్రజలు పోలీసులకు సహకరించి, నిబంధనలు పాటిస్తూ దుర్గామాత నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై సతీష్ సూచించారు.

# మతసామరస్యానికి ప్రతీకగా పఠాన్ హుస్సేన్ మియా (బాబా) సేవాభావం



**ముదిగొండ అక్టోబర్ 20 ప్రజావాణి**
అయ్యప్ప, కనకదుర్గమ్మ మాలధారణ స్వాములకు ముస్లిం సోదరుడి ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటుపెద్దమండవ: మతసామరస్యం, సోదరభావం, మానవత్వానికి ప్రతీకగా పెద్దమండవ గ్రామానికి చెందిన ముదిగొండ మండల మనస్సాక్షి రిపోర్టర్ పఠాన్ హుస్సేన్ మియా (బాబా) నిలిచారు. అయ్యప్ప మాల, కనకదుర్గమ్మ మాల ధరించిన స్వాములకు ఆయన భిక్ష ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది.మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటేనని, ప్రేమాభిమానాలతో అందరూ కలిసిమెలిసి ఉండాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. భక్తి, సేవాభావానికి మతపరమైన హద్దులు లేవని నిరూపిస్తూ స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం గ్రామంలో సోదరభావానికి నిదర్శనంగా నిలిచింది.ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు కులమతాలకు అతీతంగా మానవత్వపు విలువలను చాటిచెబుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. పెద్దమండవ గ్రామంలో మతసామరస్యం వెల్లివిరిసేలా పఠాన్ హుస్సేన్ మియా (బాబా) చేసిన ఈ సేవాభావ కార్యక్రమం అభినందనీయం.

# గుగ్గిళ్లలో ప్రమాదకరంగా వాటర్ ట్యాంక్.. ప్రజల్లో ఆందోళన



**బెజ్జంకి,అక్టోబర్ 21(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామంలో వాటర్ ట్యాంక్ పరిస్థితి ప్రమాదకరంగా మారింది. ట్యాంక్ పై భాగంలోని పెచ్చులుఊడిపడుతుండటంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థకు చేరిన ట్యాంక్ నుంచి మంచినీటి సరఫరా కొనసాగడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశంఉందని,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాటర్ ట్యాంక్ పరిస్థితిని పరిశీలించాలని గ్రామస్థులుకోరుతున్నారు.ట్యాంక్‌కు అవసరమైన మరమ్మతులు చేపట్టి, ప్రజలకు శుభ్రమైన, సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అధికారులు చొరవ తీసుకుని సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు.

# జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావుకుదసరా పండుగ శుభాకాంక్షలు.. కంఠలి సర్పంచ్ నాగనాథ్..

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి 21**
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దసరా పండుగ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు కంఠలి సర్పంచ్ నాగనాథ్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ...
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమ దసరా పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించిన రోజుగా, శ్రీరాముడు రావణాసురుడిపై విజయం సాధించిన సందర్భానికి గుర్తుగా దసరా పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.
తెలంగాణలో దసరా పండుగకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బతుకమ్మ వేడుకలతో తెలంగాణ పల్లెలు, పట్టణాలు పూల సౌందర్యంతో కళకళలాడుతాయి. విజయదశమి రోజున కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకచోట చేరి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు.ఈ పండుగ ప్రజల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించడంతోపాటు ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చింతనను చాటిచెబుతుంది. చెడు ఆలోచనలను విడనాడి మంచి మార్గంలో పయనించాలని, సమాజంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని దసరా పండుగ సందేశమిస్తోంది.ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు అందరూ అభివృద్ధి సాధించాలని కోరుకుంటూ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు.



# చండూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా విజయదశమి

**మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో**



**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి**
ండూర్ మున్సిపాలిటీ కేంద్రంలో విజయదశమి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రావణ దహనం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మున్సిపాలిటీ ఆవరణ మొత్తం పూల తోరణాలతో, విద్యుత్ దీపాలతో కళకళలాడింది. వేడుకను చూసేందుకు చండూర్ పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ, "చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకే విజయదశమి. అందరూ ఐక్యంగా ఉండి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని" కోరారు.

# జుక్కల్ ఎస్సై మురళి కు కౌలాస్ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి 21**
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం ఎస్సై మురళి కు కౌలాస్ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్ దసరా పండుగ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజేష్ మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమదసరా పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించిన రోజుగా, శ్రీరాముడు రావణాసురుడిపై విజయం సాధించిన సందర్భానికి గుర్తుగా దసరా పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.తెలంగాణలో దసరా పండుగకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బతుకమ్మ వేడుకలతో తెలంగాణ పల్లెలు, పట్టణాలు పూల సౌందర్యంతో కళకళలాడుతాయి. విజయదశమి రోజున కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకచోట చేరి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు.ఈ పండుగ ప్రజల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించడంతోపాటు ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చింతనను చాటిచెబుతుంది. చెడు ఆలోచనలను విడనాడి మంచి మార్గంలో పయనించాలని, సమాజంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని దసరా పండుగ సందేశమిస్తోంది.ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు అందరూ అభివృద్ధి సాధించాలని కోరుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు.




# ఆర్అండ్‌బీ రోడ్డుపై నిరంతరం నీరు.. దెబ్బతింటున్న రహదారి!

**పట్టించుకోని అధికారులు.. ప్రమాదాల ముప్పులో వాహనదారులు**

**కూసుమంచి, అక్టోబర్ 21( మన ప్రజావాణి):**
ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గైగోళ్లపల్లి నుంచి నరసింహులగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై ఉడతలగూడెం శివారులో నిరంతరం నీరు ప్రవహిస్తుండటంతో ఆర్అండ్‌బీ రహదారి దెబ్బతింటోంది. వ్యవసాయ పొలాలకు నీటిని తరలించే పైపుల నుంచి నీరు రోడ్డుపైకి రావడంతో రహదారి తడిసి గుంతలు ఏర్పడుతున్నాయి. దీంతో రోడ్డు క్రమంగా ధ్వంసమవుతోంది.
ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే రైతులు, ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై నీరు నిలిచి ఉండటంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుపై నీరు పారుతున్నా అధికారులకు కనిపించడం లేదా? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. రహదారి మరింత దెబ్బతినకముందే సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరుతున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com